www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

ఆదివారం | 22 | మార్చి | 2026 పేజీలు : 7

## కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం



-సాయి బాలాజీలోనే మరోసారి
-ఆందోళనలో రైతులు

2లో

## క్రమశిక్షణ, సోదరభావానికి ప్రతీక రంజాన్



**- పండుగలు మనుషుల మధ్య ఐఖ్యతను పెంచుతాయి : కూనంనేని**
**- గంగా-జమునా తెహాజీబ్ సంస్కృతి కాపాడుకుందాం**
**- నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత**
**- రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు**

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** రంజాన్ పర్వదినం క్రమ శిక్షణకు, సోదరభావానికి ప్రతీకని, ఈ పండుగ సమాజంలో శాంతిని వెల్లవిరియజేస్తుందని, రంజాన్ కేవలం ముస్లీం సోదరుల పండుగే కాకుండా సమస్త మానవాళికి ఒక సందేశమని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నియోజకవర్గ పరిధిలోని పలు మసీదులు, ఈద్గాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని వారికి పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం గొప్పవిషయం అన్నారు. రంజాన్ మాసం నేర్పిన త్యాగనిరతి, ధాతృత్వం ఏడాది పొడవునా కొనసాగించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాలు అదేవిధంగా ఖబరిస్తన్ల అభివృద్ధిపై తనకు ప్రత్యేక దృష్టి ఉందని,

మిగతా 2లో..

## గ్యాస్‌పై ఆందోళన



**-కృత్రిమ కొరత సృష్టిస్తున్నారన్న ఆరోపణ**
**-వ్యాపార వర్గాల్లో గందరగోళం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వం ఏమి చెప్పినా వంట గ్యాస్ లభ్యతపై ప్రజల్లో తీవ్ర ఆందోళన ఉంది. గతంలో వంట గ్యాస్ ధరల పెంపుదలపై ఆందోళన తప్ప లభ్యతపై ఏనాడు సంశయం లేదు. కానీ అసలు సరఫరాలో లోపం ఉన్నదో, కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారో కానీ వినియోగదారులు మాత్రం గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్ బుకింగ్‌లో ఎంత ప్రయత్నించినా సిలెండర్ బుక్ కాకపోవడం జరుగుతుంది. సిలెండర్ కోసమని గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళితే ఓటిపి అడుగుతున్నారు. వినియోగదారులకు మాత్రం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఓటిపి రావడం లేదు. దీనితో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొందరు గ్యాస్ భవిష్యత్తులో అందుబాటులోకి రాదంటూ ప్రచారం జరుగుతుండడంతో వినియోగదారులు ఇబ్బందులు

మిగతా 2లో..

## నయా మట్టి దందా..!



**- కొత్త ఎత్తుగడలతో అక్రమ తవ్వకాలు, డంపింగ్‌లు**
**- ఆర్టీఏ పత్రాలు ముగిసిన రోడ్లపైనే లారీలు**
**- కస్నాతండాలో తవ్వకం వరంగల్‌హైవే పక్కన డంపింగ్**
**-చేష్టలుడిగి చూస్తున్న అధికార యంత్రాంగం**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలో మట్టి దందా కొత్త రూపం దాల్చింది. ఎటువంటి అనుమతులు లేకుండా రైతుల బీడుల్లో అక్రమంగా తవ్వి, అడ్డగోలు డంపింగ్‌లు చేసుకుంటున్నారు. అక్కడి నుంచి యథేచ్చగా పెద్ద పెద్ద మాన్ల ద్వారా గృహాలు, వెంచర్లకు తోలుతూ

మిగతా 2లో..

## వడగండ్ల వాన







**అకాల వర్షం.. మొక్క జొన్న రైతులకు నష్టం**
**- కల్లాల్లో మిర్చి పంటను కాపాడుకునేందుకు రైతుల హైరానా**

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన కురిసింది. పాల్వంచ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలు లక్ష్మీదేవిపల్లి మండలంలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం పడటంతో రైతులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ అకాల వర్షం రైతున్నలకు శాపంగా మారింది. మొక్కజొన్న రైతులతో పాటు మిర్చి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లాలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో మొక్కజొన్న పెద్దఎత్తున నేలరాలడంతో రైతాంగానికి నష్ట వాటిల్లింది. పాల్వంచ పట్టణంతో పాటు మండల పరిధిలోని కోడిపుంజుల వాగు పంచాయితీ పూసలతండ, పునుకుల, కరకవాగు, కిన్నెరసాని, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఉమ్మడి రేగళ్ల, బంగారు చెలక పంచాయితీల్లో వడగండ్ల వాన పడటంతో పంటలపై తీవ్ర ప్రభావం పడింది. మరో ప్రక్క జిల్లాలోని పలు చోట్ల రైతులు మర్చి కోసి కళ్లాల్లో ఆరబెట్టారు. అనుకోని వర్షం పడటంతో రైతులు కళ్లాల వద్ద హైరానా పడ్డారు. మర్చిపై బరకాలు కప్పుకుని పంట తవడవ కుండా రక్షించుకునేందుకు ఒత్తిడికి లోనయ్యారు. అకాల వడగండ్ల వాన, ఈదురు గాలులతో నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# గ్యాస్‌పై ఆందోళన

**(మొదటిపేజీ తరువాయి)** పడుతున్నారు. మళ్లీ కట్టెల పొయ్యి తప్పదా అన్న ఆలోచనలో ఉన్నారు. ముఖ్యంగా గ్యాస్ కొరతకు సంబంధించి వ్యాపార వాణిజ్య వర్గాల్లో ఇక వ్యాపారాలను నిర్వహించగలమా అన్న సంశయం బయలుదేరింది. మారిన పరిస్థితుల్లో ఆహార పదార్థాల తయారీ మొత్తం గ్యాస్‌పైనే సాగుతుంది. ఇండ్లలో ఉపయోగించే వంట గ్యాస్‌కు ఎంత డిమాండ్ ఉందో కమర్షియల్ సిలెండర్లకు అంతే డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 20 శాతం కమర్షియల్ సిలెండర్లను అదనంగా పంపుతామని ప్రకటించినప్పటికీ దాని అమలు తీరుపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇక సందట్లో సడేమియా అన్నట్లు కొందరు ఇష్టానుసారంగా వసూళ్లు ప్రారంభించారు. ఖమ్మంలో రూ.1200 నుంచి రూ. 1300ల వరకు వసూలు చేస్తుండగా వైరాలో కొందరు బుక్ చేయని వినియోగదారుల వద్ద నుంచి రూ.1500ల వరకు వసూలు చేస్తున్నారు. బుకింగ్ కాలేదన్న నేపంతో వినియోగదారులను తిప్పుకుంటున్నారు. గతంలో చాలా మంది గ్యాస్‌కు సంబంధించి పాసుపుస్తకాలు తీసుకోలేదు. పాసుపుస్తకం తీసుకోకపోయినా గ్యాస్ సకాలంలో అందుతుండడంతో చాలా మంది వినియోగదారులు గ్యాస్‌కు సంబంధించిన పాసుపుస్తకంపై దృష్టి సారించలేదు. అదే ఇప్పుడు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెట్టింది. గ్యాస్ పుస్తకం లేకపోతే బుక్ చేసుకునే అవకాశం లేక అదనంగా చెల్లించి గ్యాస్ సిలెండర్‌ను తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మొత్తంగా గ్యాస్ కొరత ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపుతుండగా కొందరికి మాత్రం కాసులు కురిపిస్తుందన్నది వాస్తవం.

# నయా మట్టి దందా..!

**(మొదటిపేజీ తరువాయి)**

సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందాలో అధికారుల అనుమతుల మాటను కాసేపు పక్కన పెడితే. అంతకంటే ప్రమాదకరమైన ఓ అంశం వెలుగులోకి వస్తుంది. రోడ్లపై తిరుగుతున్న వాహనాల్లో చాలా వాటికి బ్రేక్, ఇన్సూరేన్స్, ఇలా సరైన పత్రాలు లేకపోయినా ఇష్టానుసారంగా సంచరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఒక వేళ జరగరాని ఘటన సంభవిస్తే, ప్రమాదానికి గురైన వారికి ఎలాంటి సహాయం అందక ఏకాకులుగా మారే పరస్థితులు ఏర్పడే అవకాశముందని, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిని కట్టడి చేసేందుకు మైనింగ్ శాఖ ఉన్నప్పటికీ మామూలుగా తీసుకుంటూ మిన్నకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దందాకు కొందరు అధికారుల ప్రమేయం ఉన్నట్లుగా గుసగుసల వినిపిస్తున్నాయి.

**ఆర్టీఏ నిబంధనలకు చెల్లు చీటీ...**

మట్టి రవాణాలో ఉపయోగిస్తున్న అనేక వాహనాలు ఆర్టీఏ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానమైన ఇన్సూరేన్స్‌తో పాటు బ్రేక్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి తప్పనిసరి పత్రాలు గడువు ముగిసినప్పటికీ యథేచ్ఛగా తిరుగుతున్నాయి. సంబంధిత అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ఇష్టానుసారంగా రయ్‌రయ్ మంటూ రోడ్లుపై చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళ్లలో పెద్ద సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరస్థితి నెలకొన్నదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇలానే కొనసాగితే ప్రమాదాలు సంభవిస్తే బాధితులకు సరైన పరిహారం అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తంమవుతోంది.

**అక్రమ డంపిగ్‌లు...**

మట్టి తవ్వకాల్లో కొత్త దందాకు తెరలేపిన మట్టి వ్యాపారులు. అదే స్థాయిలో మట్టిని దాయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల కళ్లు కప్పాలనే లక్ష్యంతో ఇతర ప్రాంతాల నుంచి మట్టి తెచ్చి అక్రమ డంపింగులకు పాల్పడుతున్నారు. అధికారులు ఎవరైనా ఇదేమిటని అడిగితే తాము మట్టి తవ్వలేదని, చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా కస్నాతండాలో తవ్వి ఏదులాపురంమున్సిపాలిటీ క్రాస్‌రోడ్ సమీపంలోని వరంగల్ హైవే పక్కన ఓ స్థలంలో డంప్ చేస్తు



న్నారు. అక్కడి నుంచి యథేచ్ఛగా గృహ అవసరాలు, వెంచర్లకు తరలిస్తున్నారు. అలా ఆటోనగర్‌రోడ్డు గుండా మద్దులపల్లి రెవిన్యూలోని ఓ వెంచర్‌లోకి పగలు, రాత్రి మాస్ల ద్వారా మట్టిని నింపుతున్నారు. ఇందుకు గాను ఒక్కో ట్రిప్‌కి రూ.5వేలు తీసుకుంటుండగా 120 వరకు ట్రిప్పులు తోలినట్లు యజమాని తెలిపాడు. అంటే అక్షరాల ఆరు లక్షల రూపాయల మట్టిని అందులో పోశారు. ఇంకా సుమారు అంతటి స్థాయిలో మట్టి అవసరమవుతుండగా ఈ డంపింగ్ ద్వారా తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రాయల్టీ కోల్పోతుందనేది స్పష్టంగా కనిపిస్తోంది.

**మాముళ్ల మత్తులో మైనింగ్ శాఖ...**

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన మైనింగ్ శాఖలోని కొందరు అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. దీంతో తవ్వకాలు పగలు, రాత్రి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సబంధిత మైనింగ్‌శాఖ స్పందన లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, డంపింగ్‌లు, రవాణా కొనసాగుతున్నప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. తరచూ ఫిర్యాదులు వచ్చినప్పటికీ తనిఖీలు పేరుకే నిర్వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ తనిఖీల సమయంలోనూ వాహనాలను పట్టుకుని అక్కడే బేరమాడుకుంటున్నట్లు మట్టి వ్యాపారులే గుసగుసలాడుతున్నారు. కాబట్టి ఈ నేపథ్యంలో అక్రమ మట్టి తవ్వకాలపై మైనింగ్ శాఖ నుంచి చర్యలు తీసుకునే అవకాశం లేదనేది తెలుస్తోంది. కాబట్టి జిల్లా కలెక్టర్ స్పందించి మైనింగ్ శాఖను మందలించి మొట్టికాయలు వేస్తే తప్ప తీరు మార్చుకునే పరిస్థితి కనిపించడం లేదు.

## క్రమశిక్షణ, సోదరభావానికి ప్రతీక రంజాన్



**(మొదటిపేజీ తరువాయి)** వాటి పునః నిర్మాణానికి అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముస్లీం మైనార్టీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ప్రభుత్వం పరంగా అందాల్సిన ఫలాలు ప్రతీ ఒక్క పేదకుటుంబానికి చేరేలా చూస్తామని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో అన్ని మతాల వారు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు ముత్యాలవిశ్వనాథం, పూర్ణ చంద్రరావు, సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, మైనార్టీ నాయకులు నయూమ్ ఖురేషీ, అబీద్ హుస్సేన్ ఉమర్ ఫరూక్, జహంగీర్, అమీర్ ఖాద్రి, అబుద్ల్ కరీమ్, జుబేర్, జావెద్, కార్పొరేటర్లు సాయిబాబా, విశ్వేశ్వరరావు, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, జ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం

**ప్రజాపక్షం/మధిర :** మధిర మండలం దెందుకూరులో సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీలో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా కోల్డ్‌స్టోరేజీ నిర్వహకులు, రైతులు ఆందోళన చెందారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి కోల్డ్‌స్టోరేజీలో దాచుకున్న రైతులు మిర్చి కాలిపోవడంతో ఆందోళన చెందారు. గతంలోనూ కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం జరగడం, ఇన్సూరెన్స్ నిర్వహకులు వచ్చి కోల్డ్ స్టోరేజీ యాజమాన్యానికి, రైతులకు నగదు చెల్లించడం జరిగింది. గతేడాది కాలంలో కోల్డ్ స్టోరేజీలో నీళ్లు వచ్చాయని, మిర్చి తడిసిపోయిందని రైతులకు నష్టం కలుగకూడదని కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం ఇన్సూరెన్స్ కంపెనీ యాజమాన్యం నుంచి సుమారు రూ. 6 కోట్ల వరకు రైతు పేరు మీద తీసుకున్నట్లు సమాచారం. శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోతున్న రైతులు ఎవరు బ్యాంకు లోన్లు ఎంత ఉన్నాయి, కోల్డ్‌స్టోరేజీ యాజమాన్యం ఎంత మిర్చిని నిల్వ ఉంచింది అనేది తెలియాల్సి ఉంది. సాయి బాలాజీ కోల్డ్‌స్టోరేజీకి అసలు ఇన్సూరెన్స్ ఉందా, రెన్యూవల్ చేశారా, ఎంత మేరకు ఇన్సూరెన్స్ చేశారు అనేది తేలియాల్సి ఉంది. కోల్డ్‌స్టోరేజీలో అసలు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం అన్ని ఉన్నాయా లేదా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు ప్రమాదం ఏవిధంగా జరిగింది, తరచూ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీలోనే ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నది ఇప్పుడు రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు మంచి ధర కోసం పండించిన పంటను కోల్డ్‌స్టోరేజీలో దాచుకుంటే చివరకు కన్నీరే మిగులుతుంది తప్ప న్యాయం జరగడం లేదని ఆందోళన చెందుతున్నారు. కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు వారి సొంత ప్రయోజనాల కోసం రైతులను మోసం చేస్తున్నారా అసలు షార్ట్‌సర్క్యూట్ నిజంగానే జరిగిందా లేదా నిర్వహకుల ప్రమేయం ఉన్నదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజీలో ప్రమాదం జరిగి రైతులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు లేకపోలేదు. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే ప్రమాదామా లేదా మోసపూరితమా అనేది తేలియాల్సి ఉంది.

## అడవులను సంరక్షించుకోవాలి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డిఆర్‌వో సాల్మాన్ రాజ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని గణేశ్వరం గ్రామంలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అడవుల వల్ల కలిగే లాభాలను, నష్టాలను వాతావరణంలో వచ్చే మార్పుల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా లచ్చిరాంతండాలో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వేసవిలో పిచ్చుకలకు దాహార్తిని తీర్చుటకు మట్టి చిప్పలలో నీళ్లు అందించుటకు ఉట్లు, మట్టి చిప్పలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాలలో నీటి కోసం ఉట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌బివోలు కన్నయ్య, రవి, వెంకటరమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మేయర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రంజాన్ పండుగ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతి మాజోహరా ముక్తార్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో శనివారం మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దంపతులకు మేయర్ నూతన వస్త్రాలను అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగులదంతా ఒకే కుటుంబం

**-రంజాన్ వేడుకల్లో ఏలూరి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మతాలకు అతీతంగా ఉద్యోగులదంతా ఒకే కుటుంబమని టిజివో రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజేఏసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం టిఎన్‌జీవో కాలనీలోని ఈద్గాను ఏలూరి శ్రీనివాసరావు సందర్శించారు. ఈద్గా అభివృద్ధికి పలు సూచనలు చేశారు. అనంతరం టిజీవో మాజీ అధ్యక్షులు ఎస్‌కె ఖాజామియా, ప్రొ॥ ఎండి జాకీరుల్లా, ఎండి ముజాహిద్దీన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్‌కె సలీం, టిఐజిఎల్‌ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె నయీం, డ్రైవర్ల సంఘం హౌజ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఎస్‌కె సలీం, ఎస్‌కె అస్లాం, గఫూర్, సాబీర్ పాషా లతో పాటు ఉద్యోగ సంఘాల నాయకుల ఇండ్లకు వెళ్లి ఏలూరి శ్రీనివాసరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, తోటి వారి పట్ల సోదరభావం కలిగి ఉండాలన్నారు. నెల రోజుల పాటు పవిత్ర ఉపవాస దీక్షలను పూర్తి చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, టిజివో కార్యదర్శి మోదుగు వేలాద్రి, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, హౌజ్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విజయ్‌కుమార్, టిఎన్‌జీవో రాష్ట్ర కార్యదర్శి జయపాల్, వివిధ సంఘాల బాధ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వార్కా జ్యువెల్స్ ప్రదర్శన ప్రారంభించిన మేయర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని శ్రీరాం హిల్స్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన స్వార్కా జ్యువెల్స్ ప్రదర్శనను మేయర్ పునుకొల్లు నీరజ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆభరణాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. ప్రదర్శన, విక్రయాలు శని, ఆదివారం రెండు రోజుల పాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మంచి నాణ్యత గల ఆభరణాలను వీక్షించి కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడపు లక్ష్మి మనోహర్‌రావు, రావూరి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు భేష్

**-టిజివో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**
**-ట్రస్ట్ తరుపున యంఫార్మసీ విద్యార్థినికి చేయూత**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పరమత సహనం, నిరుపేదలకు సాయం రంజాన్ పర్వదిన సందేశమని అట్టి రంజాన్ పండుగ నాడు యంఫార్మసీ విద్యార్థినికి చేయూతనందించిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం టిఎన్‌జీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యంఫార్మసీ విద్యార్థిని కందిమళ్ల వైష్ణవికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన రూ. 20వేల చెక్కును ఏలూరి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలన్నారు. ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన కందిమళ్ల వీరస్వామి, ఉషారాణి దంపతుల కుమార్తె వైష్ణవి ఉన్నత విద్యకు చేయూతనందించాలని తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు రూ. 20వేలు ఆర్థిక సాయం అందించినట్లు ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టిజివో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్‌జీవో జిల్లా నాయకులు సూరంపల్లి రాంబాబు, తాళ్లూరి శ్రీకాంత్, కోటగిరి రుక్మారావు, వైష్ణవి తల్లి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/వైరా:** పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్ దర్గా వద్ద నిర్వహిస్తున్న ప్రార్థనల నందు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌కి ఫోన్ చేసి అక్కడ ఉన్న సోదరులకు ఫోన్ ద్వారా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకుంటారని ఆ అల్లా వైరా నియోజకవర్గ ప్రజలపై ముఖ్యంగా ముస్లీం సోదరులపై ఆశీస్సులు ఉంచాలని వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని ముస్లీం కుటుంబ సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మసీద్ కమిటీ చైర్మన్ రసూల్ ముస్లీం ప్రార్థనల కొరకు ఎమ్మెల్యే స్థలం కేటాయించడం సంతోషమని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కి ముస్లీం సోదరులు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు.

# స్వయం ఉపాధి పధకానికి ఆన్‌లైన్ తేదీని పొడిగించాలి



**ప్రజాపక్షం/వైరా:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. దానిలో భాగంగా ఈ నెల24వ తేది వరకే లోన్‌లకు అప్లై చేసుకోవడానికి ఆఖరి తేది అని కూడా ప్రకటించారు. రాష్ట్రంలో అనేక మంది ఎస్సీ కులానికి చెందిన వారు నిరుద్యోగులు ఉండటంతో సర్వర్ బిజీ వస్తుంది అంటూ మీసేవ నెట్ సెంటర్ల వారు కాలయాపన చేస్తున్నారు. ప్రకటన చేసిన తేది నుండి మధ్యలో నాలుగు రోజులు సెలవులు రావడంతో ఒకరోజు ఉగాది, రంజాన్ ఆదివారం కావడంతో కుల ఆదాయ పత్రాలు తహాశీల్దార్ ఆఫీసుల నుండి రావడం కాలయాపన జరుగుతుంది. ఈ విషయాన్ని గమనించి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు తేదిని పొడిగించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ముస్లింల పవిత్ర పండుగైనా రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్ )ను ఘనంగా నిర్వహించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులు శనివారం ఉదయం నుంచి మసీదులలో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి అల్లాహ్ ప్రార్థించారు. రంజాన్ సందర్భంగా ఖమ్మం నగరంలోని గొల్లగూడెం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు భారీగా తరలి వచ్చారు. మత పెద్దల ప్రార్థనల అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక వంటకాలను ఖీర్ కుర్మా, బిర్యానీ తదితర వంటకాలు తయారు చేసి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆస్వాదించారు. గొల్లగూడెం ఈద్గా వద్ద పోలీసుల ఆధ్వర్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు నిర్వహించారు. గొల్లగూడెం ఈద్గా వద్ద జరిగిన వేడుకలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, పలువురు నాయకులు హాజరై ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు : కాపా మురళీకృష్ణ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో నాల్గో వార్డుకి చెందిన కాంగ్రేస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ బీబాసాహెబ్, షేక్ ఉద్దండు, మరికొంతమంది ముస్లీం సోదరులు ఇంటింటికి వెళ్లిన జిల్లా కాంగ్రేస్‌మ డెఇకల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వారి ఆతిధ్యాన్ని స్వీకరించి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల రత్నాకర్, కట్ల నవీన్, సల్మాన్, ఉస్మాన్, లైక్‌ఉద్దీన్, చిన్న ఉస్మాన్, నజీరుద్దీన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. శనివారం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ తుళ్లూరి నిర్మలకుమారి ప్రారంభించారు. దాతల సహకారంతో భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు బొబ్బ కృష్ణ ప్రసాద్, లక్కిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. జమలాపురం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, సరోజిని దంపతుల మనువరాలు లక్ష్మి శాన్విత పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కొడాలి జయలక్ష్మి, ఉపాధ్యక్షులు గిరిజలక్ష్మి, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, సహయ కార్యదర్శి కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, చొప్పవరపు శ్రీనివాసరావు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**పాల్గొన్న పలువురు రాజకీయ నాయకులు**







**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ, మండలంలో ఘనంగా నిర్వహించారు. వైరా మండలం ఖానాపురం, తాటిపూడి, వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీం సోదరులకు రాజకీయ పార్టీ లనాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు ప్రత్యేక దీక్ష చేపట్టి ప్రార్థనలు నిర్వహించడం మంచి శుభప్రదం అని అన్నారు. అల్లా దీవెనలు ప్రతిఒక్కరికి అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్, ఉపాధ్యక్షులు షేక్ మీరాసాహెబ్, కమిటీ సభ్యులు గౌస్, రెహమాన్, మీరా, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మార్కెట్ చైర్మన్ గంగారావు,మ ఆజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దాసరి దానియేలు, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటకనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, వేముల రత్నాకర్, వుండ్రు శ్యామ్‌బాబు, పొదిల హరినాధ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, పనితి సైదులు, రిజ్వాన్, వీరంశెట్టి సీతారాములు, పమ్మి అశోక్, పనితి శ్రీనివాసరావు, యామాల గోపాలరావు, కౌన్సిలర్లు మోర్ శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, చిలకా చిన్న కోటయ్య, దొంతబోయిన వెంకటేశ్వర్లు,అశ్విని జవ్వాజి నాగరాజు, తాటిపూడి ఉప సర్పంచ్ ఇస్మాయిల్, పల్లపు కొండలు, రేచర్ల శ్రీకాంత్, ముస్లీం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ స్థల పరిశీలన



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని శనివారం సర్పంచ్ తుళ్లూరి నిర్మలకుమారి, ఖమ్మం ఎఫ్‌డివో కృష్ణప్రసాద్ లు పరిశీలించారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించి ఎఫ్‌డివోకు సర్పంచ్ పలు అంశాలను వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో జమలాపురానికి 33కెవి విద్యుత్ ఉప కేంద్రం మంజూరైందని సర్పంచ్ తెలిపారు. ఉప కేంద్రాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఏకో టూరిజం పార్కు పక్కన స్థలంలో సబ్ స్టేషన్ నిర్మించాలని పంచాయతీ తీర్మానం చేసిందన్నారు. అటవీశాఖ తరుపున ఆ స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్మించేందుకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చూడాలని సర్పంచ్ నిర్మల కుమారి ఫారెస్ట్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో సురేష్‌కుమార్, ఎఫ్‌బివో సత్యకృష్ణ, లింగేశ్వర్, లలితకుమారి పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని రామాపురం గ్రామంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంజాన్ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ట్రెజరర్ షేక్ నాగులమీరా, మసీదు కమిటీ వైస్ ప్రెసిడెంట్ పకీర్ సాహెబ్ లు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్, షేక్ మస్తాన్ వలీ, షేక్ శాబాసు, బాజీ, బాషా, ఎండి గౌసుద్దీన్, చిన్న నాగులు, షేక్ పెద్ద నాగులు, హుస్సేన్ సాహెబ్, రెహమతుల్లా, పఠాన్ మస్తాన్, వలీ, సుభాని తదితరులు ఉన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని జెడ్పిసెంటర్‌లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. శనివారం జెడ్పి సెంటర్‌లో ఆటో రెగ్జిన్ వర్క్ ప్రో॥ యాసిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరితో కలిసి తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, డిసిసి సెక్రటరీ ముక్రంఅలీఖాన్, జాని తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అవగాహన లోపం

### -రంజాన్ నిధుల పంపిణీలో పక్షపాతం?

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన ఇఫ్తార్ నిధుల పంపిణీపై వివాదం నెలకొంది. మండలానికి సుమారు రూ 54వేల నిధులు మంజూరైనప్పటికీ, అవి మండల పరిధిలోని అన్ని మసీదుల కమిటీలకు సమాచారం అందించి సమన్వయంతో సమానంగా పంపిణీ చేయాల్సి ఉండగా, కేవలం మండల కేంద్రంలోని మసీదు బాధ్యులకే అధికారులు నిధులు మరియు రంజాన్ తోఫా కిట్లు అందించినట్లు సమాచారం. మండలంలోని జగన్నాథపురం, మూకమామిడి గ్రామాలకు గతంలో అందించబడిన రంజాన్ కిట్ల సంఖ్య ఈ సారి గణనీయంగా తగ్గినట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో 100కు పైగా కిట్లు అందుకున్న గ్రామాలకు ఈసారి కేవలం 40 కిట్లు మాత్రమే అందించారని వారు పేర్కొంటున్నారు. అదే విధంగా ఇఫ్తార్ విందుల కోసం కేటాయించిన నిధుల్లో పండుగ ముగిసినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా గ్రామాలకు అందలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిధుల పంపిణీలో పాదర్శకత లేకపోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం సమానత్వాన్ని లక్ష్యంగా పెట్టుకుని కేటాయించిన నిధులు కొద్ది మందికే పరిమితం కావడం గ్రామీణ ముస్లిం సమాజం పట్ల వివక్ష చూపినట్లుగా ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిధుల పంపిణీపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో మండలంలోని అన్ని గ్రామాలు సమానంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏదులాపురం మున్సిపాలిటీలోని మద్దులపల్లిలో అక్కడి సిపిఐ పార్టీ నాయకుడు షేక్ జానీమియా తన నివాసం వద్ద సేమియా విందును శనివారం ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జానీమియాను ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జానీమీయా రంజాన్ ఆప్యాయతగా స్వీట్ తినిపించాడు. అనంతరం సేమియా విందును దయాకర్‌రెడ్డి సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్నా మీరు ఏర్పాటు చేసిన సేమియా విందు ఎంతో అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. తొలుత అక్కడి ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగా దయాకర్‌రెడ్డి వారిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు దండి రంగారావు, ఇనుప రాంబాబు, కృష్ణకుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఉన్నం రంగారావు, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, నల్లపునేని వెంకటేశ్వర్లు, గొడ్డుగొర్ల గురు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బూర్గంపాడు మండల వ్యాప్తంగా ముస్లిం సోదర సోదరీమణులు శనివారం ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను జరుపుకున్నారు. సారపాకలోని పెద్ద మసీద్ దావత్ ఈద్గాతో పాటు తాళ్లగొమ్మూరు, జింకలగూడెం ప్రాంతంలో కూడా ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు మస్తాన్, గుల్ మొహమ్మద్, రహమత్ పాషా, ముస్లిం మత పెద్దలు సయ్యద్ అహ్మద్, ఎక్స్ ఎంపీపీ సైదులు, పఠాన్ మహబూబ్ ఖాన్, సయ్యద్ వలి, ఎస్ఎస్‌కెటి సుభాని, ఎస్ఎం షఫీ, షేక్ పాషా, జలాల్, కాజా, సాబీర్, రసూల్, బీఆర్ఎస్ నాయకులు ఖాదర్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకూబ్ పాషా, అన్వర్, అక్బర్, రఫీ, తదితర రాజకీయ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీ నియామకం పట్ల కృతజ్ఞతలు

### -మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన నూతి సత్యనారాయణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించినందుకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను నూతి సత్యనారాయణ గౌడ్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా కీలకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం హర్షణీయమన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపిలు, ఎంఎల్‌ఎల సలహాలు, సూచనలతో రెండవ జాబితాను తయారు చేసి టిపిసిసికి పంపుతామని అందులో యువకులకు, మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. జిల్లా కమిటీకి సహకరించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎంపి, ఎంఎల్‌ఎలకు సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రంప్ వ్యవహార శైలితో ప్రపంచానికే ముప్పు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అమెరికా అధ్యక్షుడు ట్రంపు వ్యవహార శైలి, యుద్ధోన్మాదం ప్రపంచానికి ముప్పుగా ఏర్పడిందని ట్రంపును అంటకాగుతున్న మోడీ విదేశాంగ విధానాలు మన దేశ ప్రజలకు శాపంగా మారాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు అన్నారు. సిపిఐ సత్తుపల్లి టౌన్ ముఖ్యుల సమావేశం విశ్వశాంతి స్కూల్లో దారా భీమయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచం పై తన ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం, గల్ఫ్ లో ఆయిల్ నిక్షేపాలు దొంగిలించడం కోసం, అణ్వాయుధాలు పేరుతో అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంగించి ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దురాక్రమణ యుద్ధానికి పాల్పడుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు విధానాలు ఈ ప్రపంచానికి పెనుముప్పుగా ఉన్నాయన్నారు. తన మాట వినని దేశాల దగ్గర ఉన్న ఆయిల్ నిక్షేపాలను దొంగిలించడం కోసం ఆ దేశ సార్వభౌమత్వం పై దాడి చేస్తూ ఆ దేశ ప్రజలను పిల్లలను కర్కశంగా చంపుతున్నారని విమర్శించారు. రానున్న కాలంలో ఇదే విధానాన్ని కొనసాగిస్తూ క్యూబా ఇంకా కొన్ని దేశాలపై దాడికి సిద్ధంగా ఉన్నాడని, అణ్వాయిదాలు ఉన్నాయని నెపంతో గతంలో ఇరాక్ పై దాడి చేసి ఆ దేశాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ని హత మార్చిన ఆనాటి పాలకులు నేడు ఇరాన్ పై దాడులకు పాల్పడుతూ ఇజ్రాయిల్ ని అడ్డం పెట్టుకొని యుద్ధాన్ని కొనసాగిస్తున్న తీరు దుర్మార్గమైనదని విమర్శించారు. అలాంటి యుద్ధ పిపాసికి వంత పాడుతూ మనదేశ అలీన విదేశాంగ విధానాన్ని అమెరికా ముందు తాకట్టు పెడుతూ అమెరికాకు మోకరిల్లుతున్న మోడీ విధానాల ఫలితంగా ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని, వంటగ్యాసు, డీజీల్, పెట్రోల్ కొరత ఏర్పడి సామాన్యులు బ్రతకటం ఇప్పటికే భారంగా మారిందన్నారు. మన దేశ ప్రధాని మోడీ ఇజ్రాయిల్ ని పితృదేశంగా పేర్కొనటం అవమానకరమని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మోడీ తన విదేశాంగ విధానాన్ని సమీక్షించుకొని ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్, భీమయ్య, సుధాకర్, నరసింహారావు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సూర్య ప్రకాష్ , ప్రసాద్, సురేష్, చైతన్య, సత్య ప్రసాద్, వెంకటేష్, రాము, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మసక బారుతున్న మణుగూరు..!

### వ్యాపారం లేక వలస వెళుతున్న బడా చిరు వ్యాపారులు.



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు పట్టణంలో వ్యాపారాలు గత పది సంవత్సరాల క్రితం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండేది. ఇప్పుడు వ్యాపారం లేక ఉపాధి అవకాశాలు లేకపోవడం తో వలసలు మూసివేత ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డు దర్శనమిస్తుంది. మణుగూరులో వ్యాపారాలు లేక దుకాణాలు వెలవెల పోతున్నాయి. భద్రాద్రి పవర ప్లాంట్ నిర్మాణ దశలో పట్టణంలో ఎక్కడ అద్దెకు ఇల్లు దొరికే పరిస్థితి లేదు. కానీ నేడు పట్టణంలో ఎక్కడ చూసినా టు లేటు బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఆన్‌లైన్ డెలివరీలే కారణమా వ్యాపారులు ఇంటర్ నెట్ / ఆన్‌లై డెలివరీలే కారణమంటూ వ్యాపారాలు ఆవేదన వ్యకం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండడంతో ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్ లోనే ఆర్డర్ షిపింగ్ చేస్తున్నారు.

**బోణిలు కూడా కాకపోయే.. ఇలా అయితే బ్రతకడం కష్టమే...**

వేలకు వేలు అద్దెలు చెల్లిస్తున్న కనీసం భోనీలు కూడా కావడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యకం చేస్తున్నారు. చిరు ప్రయత్నంగా వినియోగదారులను ఆకట్టుకునేందుకు పట్టణంలోని కొంతమంది వ్యాపారులు ట్రాఫిక్ కు అతరాయం కలగకుండా షాపుల ముందు చిన్నచితక బోర్డులు, ట్రాఫిక్ ఎటువంటి అతరాయం కలగకుండా వైట్ గీత లోపలికే .. తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకుంటున్నామని సంబంధిత మున్సిపాలిటీ, పోలీస్ శాఖ అధికారులు దయ చూపాలని లేనిపక్షంలో చిరు వ్యాపారులు సైతం మూతపడే, వేరే ప్రాంతానికి వలస పోయే ప్రమాదం ఉందని స్థానిక వ్యాపారులు వాపోతున్నారు. వ్యాపారాలు నడవలేక స్థానిక వ్యాపారులు దివాలా తీస్తున్నారు. షాపులు ఖాళీ చేస్తూ జీవనోపాధికి వేరే పనులు కోసం మరో చోటికి తరలిపోతున్నారు.

**ఆన్‌లైన్ డెలివరీలే కారణమా..?**

మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలం వ్యాపారాలు ఇంట్లో దివాళా తీయడానికి ఆన్‌లైన్ డెలివరీలే కారణమంటూ వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్వాడీలు వ్యాపారం కూడా స్థానిక వ్యాపారులు దివాలా తీయడానికి మరో కారణం ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండడంతో ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్ లోనే ఆర్డర్, షాపింగ్ చేస్తున్నారు. టూత్ బ్రష్ నుండి సూది, ఫుడ్, మొబైల్స్, చప్పల్స్, మెడిసిన్, బట్టలతోపాటు మనకు అవసరం ఉన్న ప్రతి వస్తువు ఆన్‌లైన్ లో దొరుకుతుంటే కష్టమర్లు దుకాణాలకు ఎందుకు వస్తారని వ్యాపారులు వాపోతున్నారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టి, వేలకు వేలు కిరాయి ఖర్చు చేసి వ్యాపారాలు ఆన్‌లైన్ డెలివరీ తమ జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని వ్యాపారులు వాపోతున్నారు. గల్లీలోని దుకాణాలు ఆన్‌లైన్ దెబ్బతో కనుమరుగవుతున్నాయి.

**బోనీలు కూడా కాకపోయే ఇలా అయితే బతకడం కష్టమే...**

వేలకు వేలు అద్దెలు చెల్లిస్తున్న కనీసం బోనీలు కూడా కావడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారస్తులను ఆకట్టుకునేందుకు పట్టణంలోని కొంతమంది వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా షాపుల ముందు చిన్నాచితక ప్లెక్సీ బోర్డులు, ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా వైట్ గీత లోపలికే తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకుంటున్నామని సంబంధిత మున్సిపాలిటీ, పోలీస్ శాఖ అధికారులు దయ చూపాలని లేనిపక్షంలో చిరు వ్యాపారులు సైతం మూతపడే, వేరే ప్రాంతానికి వలస పోయే ప్రమాదం ఉందని స్థానిక వ్యాపారులు వాపోతున్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



**ప్రజాపక్షం/కూసుమంచి:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు, రవాణా ఛార్జీలు పెరిగి రైతులు, కార్మికులు, పేద మధ్యతరగతి ప్రజలపై భారమవుతుందని అన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ ధరలు అధికంగా ఉండగా ఇంధన ధరలు పెరగడం ప్రజలకు మరింత కష్టాలు తెస్తుందని వివరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించి ప్రజలకు అనుకూలమైన విధానాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, బుర్ర సైదులు, బత్తుల ఉప్పలయ్య, మల్సూరు, కోటయ్య, వీరభద్రం, రాజేష్, ప్రకాష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/పాల్వంచ :** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50 వేయిలు చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధి కోడిపుంజుల వాగు పూసలతండా గ్రామంలో శుక్రవారం కురిసిన వడగండ్ల వర్షానికి ధ్వంసమైన మొక్కజొన్న చేలను క్షేత్రస్థాయిలో సిపిఐ నాయకులు, రైతు సంఘం నాయకులు, రైతులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట వర్షానికి దెబ్బతినటంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచ మండలం ఉల్వనూర్, చంద్రాలగూడెం, రేగులగూడెం, మల్లారం, కోడిపుంజులవాగు, పేటచెరువు తదితర గ్రామాలలో అకాల వర్షం కారణంతో సుమారు 160 ఎకరాల మొక్కజొన్న పంట నేలమట్టం అయిందని తెలిపారు. ములకలపల్లి మండలం, లక్ష్మిదేవిపల్లి మండలం ఉమ్మడి రేగళ్ళ పంచాయితీలో సైతం చేతికొచ్చిన దెబ్బతిన్నదన్నారు. ఆరుగాలం కష్టపడుతూ సాగు చేసిన పంట నోటి కాడికి వచ్చిన దశలో దెబ్బతినటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని వాపోయారు. పంట నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 50 వేయిలు చెల్లించి రైతాంగాన్ని అప్పుల ఊబిలో నుండి కాపాడాలని కోరారు. అధికారులు తక్షణమే స్పంధించి పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలను అందజేయాలన్నారు. రైతుల కష్టాన్ని అంచనా వేసి వెంటనే ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. లేకపోతే రైతులు మరింత ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జరిగిన పంట నష్టంపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు వైఎస్.గిరి, మండల అధ్యక్షులు కొంగర అప్పారావు, అజ్మీరా శ్రీనివాస్, ఆంగోత్ బాలాజీ, జాటోత్ రమేష్, లక్ష్మణ్, గుగులోత్ మోహన్, ఆంగోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో జోరుగా అక్రమ నిర్మాణాలు..!





**ప్రజాపక్షం/పాల్వంచ :** అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణం చేపట్టారంటూ వచ్చిన ఫిర్యాదులతో కదిలిన యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిభంధనలకు విరుద్ధంగా ఉందంటూ దానిని తక్షణమే మూసి వేయాలని ఆదేశించారు. వారి ఆదేశాలను తుంగలో తొక్కుతూ, బేఖాతర్ చేస్తూ సదరు బిల్డింగ్ యాజమాని తిరిగి సెల్లార్ నిర్మాణం కొసాగించి పూర్తి చేసిన సంఘటన పాల్వంచ పట్టణ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. సామాన్య, పేద ప్రజలు తాము నివాస గృహాలు నిర్మాణం చేపడితే అన్ని రకాల అనుమతులు లేవంటూ పనులు నిలిపివేస్తారు. ప్రభుత్వ ఆదాయాన్ని దిగమింగుతున్న ఓ బడా వ్యాపారి పట్ల ఉదాసీనంగా ఉండటం అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ఎత్తున ముడుపులు పుచ్చుకొని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాల్వంచ మునిసిపల్ అధికారులు వింత పోకడలతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు. పట్టణ వ్యాప్తంగా నిర్మించిన పలు నిర్మాణాలకు పూర్తిస్థాయి ప్రభుత్వ అనుమతులు లేవని గత కొంత కాలంగా పట్టణ వ్యాప్తంగా పలు సామాజిక మాధ్యమాలలో గిరికీలు కొడుతున్నాయి. కొన్నింటిపై చర్యలు తీసుకొని మిగతా వాటి పట్ల ఉదాసీనంగా ఉండటంతో సంభంధిత అధికారుల వైఖరిపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**గోరంత అనుమతులు కొండంత నిర్మాణాలు...**

మునిసిపల్ కార్యాలయం నుండి గోరంత అనుమతులు తీసుకొన్న నటరాజ్ సెంటర్‌లోని ఓ బియ్యం వ్యాపారి కిన్నెరసాని రహదారిలో గుట్టు చప్పుడు కాకుండా సెల్లార్‌తో కలిపి భారీ భవన నిర్మాణం చేపట్టారు. దీనిపై పలుమార్లు వచ్చిన ఫిర్యాదులతో మునిసిపల్ అధికారులు భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణాన్ని మట్టితో పూర్తిగా మూసివేయాలంటూ ఆదేశించారు. అనంతరం జరిగిన ఒప్పందాలతో మట్టితో పూడ్చి వేయకుండా చుట్టూ ఇటుకతో గోడ నిర్మించి తాత్కాలికంగా సెల్లార్‌ను మూసివేసినట్లు చేశారు. అనంతరం అధికారుల ఆదేశాలను ఎంత మాత్రం పట్టించుకోకుండా, లెక్కచేయకుండా భవన నిర్మాణంతో పాటుగా ధర్జాగా సెల్లార్‌ను పూర్తి చేసి గృహప్రవేశం చేసిన యాజమాని ఓ ప్రముఖ ప్రవేటు బ్యాంకుకు కిరాయికి ఇచ్చినట్లు తెలుస్తోంది. అధికారులు మూసివేసిన సెల్లార్‌ను ఎలా నిర్మించి పూర్తి చేశారనే సవాలక్ష అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేము కొట్టినట్టుగా చేస్తాము. మీరు ఏడ్చినట్టుగా చేయాలనే విధంగా మునిసిపల్ అధికారులు, భవన నిర్మాణ యాజమానుల ఇరువురి ఒప్పందాలు జరిగాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక మునిసిపల్ అధికారులు అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై భిన్న వైఖరిని అవలంభిస్తూ తమకు ఇష్టమైన వారి పట్ల అనుకూలంగా ఉంటూ మరికొందరి పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. సదరు భవన నిర్మాణ యాజమాని నుండి పెద్ద మొత్తంలో ముడుపులు పుచ్చుకొని వదిలేశారని ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా అధికారులు భవన, సెల్లార్ నిర్మాణం పట్ల తగు విచారణ చేసి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ప్రజలు కోరుచున్నారు.

**టిపిఓ వివరణ :** ఈ విషయంపై కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ నివాసంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు గౌసుద్దీన్ ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గౌసుద్దీన్ తన ఇంటికి అతిథిగా వచ్చిన ఇమ్మడి తిరుపతిరావుకు హిమామే జామ్ కట్టి శాలువాతో సత్కరించారు. అనంతరం గౌసుద్దీన్ మరియు వారి కుటుంబ సభ్యులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేసి పవిత్ర రంజాన్ పర్వదినాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులతో పాటు గ్రామ ప్రజలందరికీ అల్లాహ్ దీవెనలు ఉండాలని కోరారు. గౌసుద్దీన్ మంచి విజన్ ఉన్న నాయకుడని, రాజకీయాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఆయనకు రాజకీయాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత డొంకెన రవీందర్, కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను, పాలిక వీరయ్య, మోహన్, ముస్తాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల వ్యాప్తంగా శనివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరకగూడెం జామే మసీదు, సఫియా మస్జిద్‌లతో పాటు పద్మాపురం మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచే ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో మసీదులకు చేరుకుని నమాజ్‌లు అర్పించి, అల్లాహ్ దయా కటాక్షాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరుఆలింగనంచేసుకుంటూశుభాకాంక్షలుతెలుపుతూ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల కేంద్రమైన కామేపల్లితో పాటు మండల పరిధిలోని ఊటుకూరు, జింకల బంజర, ముచ్చర్ల, మద్దులపల్లి, సాతానిగూడెం, పాత లింగాల, గోవింద్రాల బంజర, పండితాపురం తదితర గ్రామాల్లోని ముస్లిం సోదరులు శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువ జామున లేచి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద పండుగ నమాజును జరుపుకున్నారు. ముస్లిం మత గురువులు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తోటి బంధు, మిత్రులకు సేమ్యాలను పంచిపెట్టారు. ఈ వేడుకల్లో ముస్లిం మత గురువులు, మండల పరిధిలోని ముస్లిం సోదరులు, చిన్నారులు పాల్గొన్నారు.

## తోటి కార్మికునికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని పింజరమడుగు గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ కార్మికుడు పోతుల సర్వయ్య అనారోగ్యంతో మృతి చెందారు. తోటి కార్మికులు ఎనిమిది వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో పని చేస్తూ చనిపోయిన కార్మికులకు ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మేకల మల్లికార్జునరావు, బోడ వెంకటేష్, వెంకటేశ్వర్లు, మంగీలాల్, జరపల రాందాస్, రాంబాబు, వీరన్న, పుల్లూరు శ్రీను పాల్గొన్నారు.

## గిరిజన మహిళలకు ఆర్థిక బలం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన మహిళలు, ఎస్‌హెచ్‌జీ(స్వయం సహాయక సంఘాలు)సభ్యులు, గిరిజన రైతులు మరియు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుతున్న మహిళలకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ఈ నెలలో ప్రారంభించనున్న భద్రగిరి మార్ట్‌లో సహజ సిద్ధమైన మరియు సేంద్రీయ(ఆర్గానిక్)ఉత్పత్తులను అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ తెలిపారు. శనివారం బూర్గంపాడు మండలంలోని అక్షయ గ్రామీణ చెక్క గానుగ మిల్లును ఆయన ప్రత్యేకంగా సందర్శించి అక్కడ తయారవుతున్న నాణ్యమైన వంట నూనెల తయారీ విధానాన్ని పరిశీలించారు. చెక్క గానుగ విధానంలో శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ సహజంగా తయారు చేస్తున్న పలు రకాల నూనెల తయారీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది సాయి చందర్, భూదేవితో పాటు అక్షయ గ్రామీణ చెక్క గానుగ నూను తయారీ యజమానులు ప్రసాద్, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** సమాజంలో మానవుల మధ్య ప్రేమ, సమానత్వం, సోదర భావం, ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందాలని సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్ అన్నారు. ఈదుల్ ఫిత్ర్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జగన్నాథపురం ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు పరస్పరం ఒకరినొకరు అర్థం చేసుకుని మనసులోని కల్మషాన్ని తొలగించి గుండెల నిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో కలిసి జీవించాలని అన్నారు. మన సంతోషంలో అందరినీ భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం వంటి సుగుణాలను మిగతా పదకొండు నెలల్లో కూడా ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో షేక్ జబ్బార్, జమీర్, బాజీబాబా, జమాల్, తాహెరా, షబ్బీర్, రమీజ్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఈదుల్ ఫిత్ర్ శుభాకాంక్షలు తెలిపారు.

# తెర అందాలు..!

**బెడ్‌షీట్స్, కర్టెన్స్, డోర్మెట్స్, అలంకరణతో ఇంటికే అందం**







**ప్రజాపక్షం/వైరా:** ఇంటి అందం కోసం ఇప్పుడు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. ఇంటి లోపల అందాల కోసం డబ్బులు భారీగా ఖర్చు పెట్టి ఇంటిని అందంగా నిర్మించుకున్న వారు ఆ ఇల్లు ఆకర్షణీయంగా ఉండేలా గృహాలంకరణలకు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంటి అందాల్లో ముఖ్యంగా డోర్ కర్టెన్స్, దివాన్ కాట్ షీట్స్, బెడ్ షీట్స్, డోర్మెంట్స్ వంటి వాటిని ప్రత్యేక శ్రద్ధతో సుందరంగా అలంకరిస్తున్నారు. పూర్వం కాలంలో బట్టల దుకాణాల్లోనే ఈ డోర్ కర్టెన్స్, బెడ్ షీట్స్ అమ్మగా డోర్మెట్స్ లాంటివి ప్రస్తుతం అన్ని దుకాణాల్లో దొరకుతున్నాయి. నూతనంగా ఇల్లు నిర్మించుకున్న వారు వారి వారి ఆర్థికంగా స్తోమతలను బట్టి షాపింగ్ చేసుకునేందుకు వీలుగా మెటీరియల్‌ను షాపు యజమానులు సిద్ధం చేస్తున్నారు. వంద రూపాయల నుంచి వేలాది రూపాయల వరకు ఈ మెటీరియల్స్ అమ్ముతున్నారు. డోర్‌లు వివిధ రకాల మోడల్స్ అందిస్తున్నారు. గుమ్మం సైజును చెప్పి అక్కడ నచ్చిన డిజైన్ క్లాత్‌ను ఎంపిక చేసుకుంటే క్షణాల్లోనే షాపు యాజమాన్యం డోర్ కర్టెన్స్‌ను తయారు చేసి అందిస్తున్నారు. అదే మోడల్ కర్టెన్స్ అయితే కొంత సమయం తీసుకుంటున్నారు. దివాన్ కాట్ సింగిల్ కాట్, డబుల్ కాట్, డోర్ కర్టెన్స్, కార్పెట్స్ నుంచి కొనుగోలు చేసుకు వస్తుంటామని వ్యాపారస్థులు చెబుతున్నారు. వీటికి సంబంధించిన రిప్రజెంటేటివ్‌లు కూడా వస్తుంటారని వారు చూపించిన వెరైటీలను ఆర్డర్ చేస్తూ ఉంటారు. వీటితో పాటు రెడిమేడ్ కూడా మార్కెట్‌లో రకరకాలుగా దొరుకుతూ ఉన్నాయి. ప్రతిఒక్కరూ రకరకాల డోర్ కర్టెన్స్ బెడ్ షీట్ పిల్లో కవర్స్ కవర్స్ సోఫా కవర్స్ ఇలా ప్రతిఒక్కరూ ఇల్లు అందంగా కనపడే విధంగా మోడల్స్‌ను ప్రత్యేకంగా తయారు చేయించుకున్నారు.

## పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి

### ఎంఎల్‌ఏ కూనంనేని





**ప్రజాపక్షం/కొత్తగూడెం :** వడగండ్లవాన, ఈదురు గాలులకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలని, పంట నష్టంపై తక్షణమే సహాయం అందేలా కృషి చేస్తానని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు రైతాంగానికి హామీ ఇచ్చారు. లక్ష్మీదేవిపల్లిమండలంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా మొక్కజొన్న పంటకు జరిగిన భారీ నష్టంపై ఆయన శనివారం స్పందించారు. రైతులు ఎదుర్కొన్న ఈ సమస్యపై అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖా, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెల్తానని భరోసా ఇచ్చారు. అన్నదాతలు ఎవ్వరూ అధైర్యపడొద్దని, అండగా ఉంటామన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రయాణికులకు వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం ఖమ్మం నూతన బస్టాండ్‌లో షాపులను డిపో మేనేజర్ శివప్రసాద్ తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ఉన్న కొన్ని షాపుల్లో వాటర్ బాటిల్స్‌ను నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలకు విక్రయించకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణికులు కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

## ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్**
**-ఘనంగా రంజాన్ వేడుకలు**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. 30 రోజుల ఉపవాస దీక్షలు ముగించుకున్న ముస్లీంలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జవహర్ నగర్ ఈద్గాలో రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలు రాజకీయ, సామాజిక పరంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజానికి ప్రభుత్వ పథకాలు సమగ్రంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సత్తుపల్లిలో ముస్లిం మహిళ అయిన రిహానా బేగం కమల్ పాషాను మున్సిపల్ చైర్మన్‌గా నియమించడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. ఇది మహిళా సాధికారతతో పాటు మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిందనే సంకేతంగా భావించవచ్చన్నారు. అదే విధంగా పట్టణ అభివృద్ధిపై కూడా హామీలు ఇచ్చారు. షాదీఖానా, ఈద్గా అభివృద్ధి పనులు త్వరలో పూర్తి అవుతాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ముస్లిం కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, హకీం,నసీమా, పట్టణ అద్యక్షుడు గాదే చెన్నకేశవరావు, వలి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/వైరా:** కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు ప్రముఖ ఎన్ఆర్ఐ వేమూరి అజయ్ రంజాన్ పండుగ సందర్భంగా సిరిపురం కెజి గ్రామంలో ముస్లీం సోదరీ, సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఇంటింటికి లీటర్ పాలు, సేమియా, పంచదార(రంజాన్ తోఫా) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబర్ షేక్ జమీల్, షేక్ లతీఫ్, సాగినేని నాగు, మోటమర్రి బోధనాచారి, నారపోగు తిరుపతిరావు, కూరాకుల గోపి, షేక్ సైదా, నారపోగు నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తూ ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పండుగను సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం తిప్పనపల్లి, చంద్రుగొండ, అయ్యన్నపాలెం, రావికంపాడు, పోకలగూడెం, మద్దుకూరు తదితర గ్రామాల ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి గ్రామ శివారులోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లింలు, హిందువులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో పలు మసీదుల నిర్వాహకులు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని మతాలు సోదరభావంతో ఉండాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండలంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గుట్టకింద గుంపు పంచాయితీకి చెందిన షేక్ గౌస్ పాషాకు నాయకులు, విలేకరులు, యువకులు కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వాంకుడోత్ నరేష్, మర్మకట్ల రోశయ్య, భూక్య రాంకిషోర్, బానోత్ కోటి, గుగులోత్ హారు, వాంకుడోత్ విజయ్, మాలోత్ రజనీకాంత్, బాణోత్ చక్రం(వీరన్న), జర్పుల చందర్, జర్నలిస్టులు ధరవత్ చందు, వెంకట్ పాల్గొన్నారు.

## విప్లవ వీరుల త్యాగాలు యువతకు మార్గదర్శకం



**ప్రజాపక్షం/కారేపల్లి:** షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్థంతి సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేంతర్, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు శివ మాట్లాడుతూ భగత్‌సింగ్ త్యాగాలు యువతకు మార్గదర్శకమని అన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రతి గ్రామం, విద్యాసంస్థలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేటి పరిస్థితుల్లో విద్య, ఉపాధి హక్కుల కోసం యువత ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ మహబూబాబాద్ జిల్లా నాయకులు గణేష్, పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు ప్రమోద్, రాజేష్, కళ్యాణ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ సేవాదళ్ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పజిల్ బక్ష అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల బెండలపాడు గ్రామంలో పద్దం రాజమ్మ, వెంకటేష్ మధ్య జరిగిన భూ వివాదాన్ని గ్రామ పెద్దలు పరిష్కరించేందుకు ప్రయత్నించగా పెద్దమనుషులు బొర్రా సురేష్, రాములు తదితరులపై అసత్య ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గత పదేళ్లుగా ఆ కుటుంబంలో తల్లి, కొడుకుల మధ్య భూమి వివాదం కొనసాగుతుందని, దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదులు కూడా నమోదయ్యాయని తెలిపారు. గ్రామంలో ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో సుమారు 300 ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు మంజూరు చేయడం జరిగిందని, ఈ అభివృద్ధిని బీఆర్‌ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈవిషయంపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ కారం వెంకటేశ్వర్లు, నాయకులు మల్లం కృష్ణ య్య, ఆంబోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** రంజాన్ మాసంలో పాటించిన నీతి, నిజా యితీ, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక మా ర్గాన్ని ఏడాదంతా కొనసాగిస్తే ఉన్నత పౌరులుగా ఎదగవచ్చునని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ అన్నారు. శనివారం రంజాన్ సందర్భంగా మధిర ఈద్గా వద్ద వందలాది మంది ముస్లింలు చేరి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సందేశంలో షేక్ ముజాహిద్ రంజాన్ సందేశాన్ని బోధించారు. రంజాన్ పండుగ మానవత్వానికి, సమానత్వానికి నిలువుటద్దమని ఆయన తెలిపారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ కూనంనేని**

**ప్రజాపక్షం/పాల్వంచ :** రంజాన్ పండుగ క్రమశిక్షణకు, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ వేడుకలను పాల్వంచలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద నమాజ్‌లు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకలకు హాజరైన ఎంఎల్ఏ కూనంనేని ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటించటంతో క్రమశిక్షణ, సహనం, దాతృత్వం వంటివి విలువలను రంజాన్ పండుగ నేర్పుతుందని చెప్పారు. పండుగలు ప్రజల మధ్యన ఐకమత్యాన్ని, ప్రేమానురాగాలు పెం పొందిస్తాయన్నారు. నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నిరుపేద ముస్లీంల సంక్షేమానికి కట్టుబడి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతీ య సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు.అన్ని మతాల ప్రజలు సోదర భావంతో జీవించాలని కోరారు. గంగా, జమునా తెహజీబ్ వంటి సంప్రదాయాలను గౌరవించడం, కాపాడుకోవటం మనపై బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్‌లు వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, గుర్రం వెంకటేశ్వర్లు, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్‌బాబు, వైఎస్.గిరి, అన్నారపు వెంకటేశ్వర్లు, బానోత్ రంజిత్, భూక్యా విజయ్, రాజశేఖర్, రామాచారి, రిజ్వాన్, ఖయూమ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం అత్యంత నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందు, ముస్లింలు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కోర్లగూడెం ఈద్గా వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు రంజాన్ ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అల్లా దయతో అందరి జీవితాలలో ఆనందం. ఆయురారోగ్యాలు మెండుగా ఉండాలని కోరారు. నేలకొండపల్లి లో రియల్ ఎస్టేట్స్ ప్రతినిధి షేక్ ఖాసింసాహెబ్ నివాసంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హిందువులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. షేక్ బుడాషియా, షేక్ ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో జరిగిన పలు చోట్ల జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, కడియాల నరేష్ పాల్గొన్నారు.

# నష్టపోయిన మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** వడగండ్ల వాన, ఈదురు గాలులతో నష్టపోయిన మొక్క జొన్న రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీ దేవిపల్లి మండలంలో అకాల వర్షం, ఈదురు గాలుల కారణంగా మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులు నష్టాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా మొక్కజొన్న భారీగా దెబ్బతిన్నదన్నారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, దిక్కుతోచని పరిస్థితిల్లో గుండెబ్బరం కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే వ్యవసాయాధికారులు పంట నష్టంపై సర్వే చేపట్టి సరైన నివేదికలు తయారు చేయాలని, ప్రభుత్వం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సిపిఐ ఆదేశాల మేరకు లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి ధీటి లక్ష్మీ పతి, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పరుమర్తి రాజు, దారా శ్రీనివాస్, కంటెం సత్యనారాయణ, శేఖర్, లక్ష్మణ్, మౌనిక, రాంబాబు, ఉమా మహేశ్వరి, తదితరులు క్షేత్రస్థాయిలో మొక్కజొన్న చేలను సందర్శించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.

## ఆక్రమణ స్థలం స్వాధీనం

**హద్దులు తొలిగించిన రెవెన్యూ సిబ్బంది**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ స్థలంను ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేయటంతో అధికార యంత్రాంగం కంచె ను తొలిగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలం ను స్థానికుడు అక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయంలో గ్రామంలో వివాదం చోటు చేసుకుంది. పంచాయతీ కార్యదర్శి ఘటన స్థలం వద్దకు వెళ్లి కంచె ఏర్పాటు చేయవద్దని సూచించారు. కానీ వారు ఖాతరు చేయకపోవటంతో ఈ మేరకు స్థానిక సర్పంచ్ బోయిన వేణు, పంచాయతీ కార్యదర్శి హనుమంతు లు స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. కాగా ఇటీవల పలు మార్లు సర్వే నిర్వహించారు. శనివారం నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ఆలస్యం మధుసూధనరావు లు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. పంచనామా నిర్వహించిన అనంతరం ఆక్రమణ నిర్ధారణ కు వచ్చారు. ఈ మేరకు పంచాయతీ రెవిన్యూ సిబ్బంది తో ఆక్రమణదారులు వేసిన కంచె ను తొలిగించారు. ప్రభుత్వ స్థలం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ను సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మార్ట్‌లో మహిళా సంఘాల ఉత్పత్తులు

**- సహజ ఉత్పత్తులు అందించే దిశగా అడుగులు**
**- ఐటిడిఏ పిఓ రాహుల్**

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీరామ నవమి నాడు ప్రారంభించే భద్రగిరి గిరిజన మార్ట్‌లో గిరిజన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు వారు తయారు చేసి సబ్బులు,షాపూలు, మిల్లెట్ బిస్కెట్లు, లడ్డూలు, పచ్చళ్ళు ఉంచనున్నట్లు ఐటిడిఏ పిఓ బి రాహుల్ అన్నారు. శనివారం పట్టణంలో దమ్మక్క జాయింట్ లియాబిలిటీ గ్రూపు ద్వారా తయారు చేస్తున్న సబ్బులు, షాంపులు నాణ్యతతో మన్నికగా ఉండేలా, ఇతర వస్తువులు సుచి, శుభ్రత పాటించి తయారు చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. అన్నిరకాల పోషకాలతో ఆరోగ్యాన్ని ఇచ్చే పలు రకాల నూనెలను మార్ట్‌లో కొనుగోలు దారులకు సరసమైన ధరలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది సాయిచంద్, భూదేవి, విజయలక్ష్మీ, వెంకట లక్ష్మీ, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.



## విషపూరిత సీడ్ మొక్కజొన్న తిని పశువుల మృతి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** తాళ్లపాయి పంచాయితీ పరిధిలోని రింగిరెడ్డిపల్లి, తాళ్లపాయి, బూర్గుకోయ గుంపు గ్రామాలలో విషపూరితంగా మారిన సీడ్ మొక్కజొన్న పంట తిని పలు పశువులు మృతి చెందాయి. గ్రామస్తుల సమాచారం ప్రకారం సుమారు ఐదు పశువులు, నాలుగు గేదెలు, రెండు దూడలు మృత్యువాత పడ్డాయి. సీడ్ మొక్కజొన్న కంకులు విరిచిన తర్వాత వారం రోజులుగా పొలాల్లోనే ఉండగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అవి విషపూరితంగా మారినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ మొక్కజొన్నను తిన్న పశువులు ఒక్కసారిగా అస్వస్థతకు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామాలలో పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఘటనపై విచారణ జరిపి రైతులకు, పశుపోషకులకు అవసరమైన సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన పాలకులు

**- బడ్జెట్‌లో విద్యకు మొండిచేయి**
**- ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం, ప్రతులు దహనం**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా మొండి చెయ్యి చూపిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజీత్ అన్నారు. ప్రభుత్వ తీరును నిరశిస్తూ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అజీత్ మాట్లాడుతూ ప్రకటించిన బడ్జెట్ లో విద్యారంగా కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయింపులు చేశారని, ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా 15 శాతం నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలకోట్ల స్కాలర్‌షిప్‌ల బకాయిలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి సరైన నిధులు కేటాయించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. కొన్ని విశ్వవిద్యాలయాలకు భారీగా నిధులు కేటాయిస్తూ మరికొన్నింటిని విస్మరించడం సరైంది కాదన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బాగాంధీ పాఠశాలలు, డిగ్రీ కళాశాల వంటి కీలక విద్యాసంస్థలకు తగిన నిధులు లేకపోవడం ఆందోళన కరం అన్నారు. విద్యాభివృద్ధి కోసం కాకుండా విద్యారంగాన్ని మరింత దెబ్బతీసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. విద్యారంగానికి కనీసం 30 శాతం నిధుల కేటాయింపు చేసి వేద విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలని అజీత్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు కళ్యాణ్, మహేష్, నవీన్, ప్రణయ్, దలీప్, రాజు, సుదీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 265 ఎకరాల్లో పంటనష్టం

**- అధికారుల నివేదిక**



**ప్రజాపక్షం/భద్రాచలం :** జిల్లాలో కురిసిన వడగండ్ల వానతో 7 గ్రామాలకు చెందిన 19 మంది రైతులకు చెందిన 265 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారులు నివేదికలు అందించారు. పాల్వంచ మండలం పాయకారి యానంబైలు, రాజాపురం గ్రామాల్లో మొక్కజొన్న పంటను సందర్శించి నష్ట స్థాయినా అంచనా వేశారు. ఈమేరకు ప్రభుత్వానికి నష్ట నివేదికలు పంపించి రైతాంగానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు తెలిపారు.